# అనుభూతి

## "ప్రేమేంద్ర"

అప్పుడే పెద్దవర్షం కురిసి వెలిసింది. అయినా, ముత్యాల్లా యింకా చిన్నచిన్న తుంపర్లు పడుతూనే వున్నాయి. ఆకాశమంతా మేఘావృతమై వుంది. చెట్లమీద కాకులు అదేపనిగా అరుస్తున్నాయి. గాలి కూడా కాస్త జోరుగానే వీస్తోంది. పెద్దవర్షం మళ్ళీ ప్రారంభిస్తుందేమో ననిపిస్తోంది వాతావరణం.

దేవాలయ ప్రాంగణంలో ఓ మూల స్తంభానికి చేరబడి వున్న ఓ బక్క చిక్కిన వ్యక్తి, నిస్పృహతో చుట్టూ కలయజూసి, లేచి నించున్నాడు.

మాసినగడ్డం అతని మొహంలోని ఆవేదనను కప్పేస్తుంది. జుత్తు తైలసంస్కారం లేనట్టు చింపిరిగా వుంది. పైజామా, చొక్కా, వేసుకుని వున్నాడు. అవి బాగా నలిగిపోయి నల్లబడి వున్నాయి. ఈ అవతారంలో అతన్ని చూసి, వయసు చెప్పలేం కానీ, తీక్ష్ణంగా పరిశీలనగా చూస్తే పాతికేళ్ళుంటాయేమో ననిపిస్తుంది.

అతని మొహం బాగా పీక్కుపోయి వుంది. కళ్లుగుంటలు పడినట్లుగా లోతుకి పోయాయి. ఓ మారు కడుపు అరచేత్తో రాసుకున్నాడు. అదో విధంగా నవ్వుకున్నాడు. ఆ నవ్వులో నిస్పృహ సుస్పష్టంగా అగుపిస్తోంది.

'ఆకలి' అంటే అర్థం యేమిటో, యిప్పుడతనికి అవగాహనవుతోంది. ఆకలి మనిషిని యెంతగా కృంగదీస్తుందో బోధపడుతోంది. తన దగ్గర డబ్బున్న వరకూ ఆ అనుభూతిని తెలుసుకోలేకపోయాడు. వేల,లక్షలూ,ప్రజలు ఆకలితో [illegible], కుస్తీపడుతూ, అర్ధమాసిన గడ్డి కరుస్తూ, యెలా బ్రతుకుల్ని యీడుస్తుంటారో వూహించుకుంటే సరికి అతనికి భయం ఆవరించింది. మనిషిగా జన్మించడమే పాపమేమో ననిపించింది. ఇన్నాళ్ళు తనకి కడుపు నింపుకుందుకు 'నీరు' తప్పించి యింకేమున్నా కావాలి. మూడు రోజులయ్యింది గామోసు నోటితోనే ఆకలిని చంపుకుంటున్నాడు!

అప్రయత్నంగా అతని కళ్ళు ఆర్ద్రమయ్యాయి. 'ఆకలి'అని యెదుటివారిని అర్థించలేడు. మర్యాద, అభిమానం,

(27 వ పేజీ తరువాయి)

కావడమో బిర్రుకావడమో తప్పలేదు. పూర్వం గ్రీసుదేశాన ఒక కథ చెప్పుకొనే వారు. ఒక దుష్టు, తన యింటికి వచ్చిన వారిని ఒక లోహ శయ్యమీద పరుండబెట్టి, దానికంటె పొడవైనవాడైతే మంచానికి సరిపడేలాగు తెగగొట్టడమో, పొట్టివాడైతే కాలుచేతులు వూడివచ్చేటంతగా మంచానికి సరిపడేటట్లుగా గుంజి లాగడమో చేసేవాడట. మన "శాస్త్రీయ" విమర్శకులు యిలాంటి పనులు చేయరాదని, ఆధునిక సాహిత్య ప్రక్రియలపట్ల మరింత సానుభూతి చూపగలరని ప్రార్థించక తప్పడంలేదు.

అర్థిస్తున్నాయి. అందుకు ఫలితంగా మాడుతోంది కడుపు—

ఎవరో ఓ వ్యక్తి దేవాలయం నుండి తిరిగి పోతున్నాడు. అతని చేతిలో కొబ్బరి చెక్క వుంది. కనీసం అందులో చిన్నముక్కయినా లెక్కించి ఇస్తే బావుండేది అనుకున్నాడు మనసులో. అతణ్ణి సమీపించాడు.

"ఏమండీ" మెల్లగా అన్నాడు.

ఆ వ్యక్తి కళ్ళెత్తి చూసేసరికి ఆకలితో వుండే ఆ అబ్బాయికి కడుపు నిండిపోయినట్టయ్యింది. వీళ్ళేనా దైవ భక్తులు! అనుకున్నాడు.

"ఏం కావాలి?" అన్నాడా పెద్ద మనిషి. ఆ స్వరంలో సున్నితం అగుపించనేలేదు.

అబ్బాయి ఆలోచించాడు. ఏమని అడగాలో ఒకంతట తట్టింది కాదు. ఆకలేస్తుందని అడగలేడు - అభిమానం చచ్చినంతవుంది. మరేమని అడగాలి? - ఆలోచించాడు. "ప్రసాదం కాస్త పెడతారా?" అన్నాడు.

ఆ వ్యక్తి అదోలా నవ్వేడు. ఆ నవ్వులో హేళన స్పష్టంగా అగుపిస్తోంది.

"పెడతాను... పెడతాను... ఎందుకు పెట్టను! పొరపాటు చేశావు. దేవుడికి సమర్పించినవాన్ని గాని, నమస్కరించినవాన్ని గాని చూస్తే నీవుండే నైవేద్యం పెట్టేవాణ్ణి. లేకపోతేనో ప్రసాదం కావాలట... అర్థమాలినవాళ్ళకోసమే అనుకున్నావా ఈ ప్రసాదం?" నవ్వుతూ అపహాస్యంగా అన్నాడు.

ఆ యువకుడు అవమానంతో, సిగ్గుతో కుంచించుకుపోయాడు.

"ఎందుకండీ అన్ని మాటలు! ప్రసాదం యిచ్చి అన్ని మాటలన్నా సహించి వుండేవాణ్ణి" వొస్తున్న వుక్రోషాన్ని బలవంతాన ఆపుకుంటూ అన్నాడు.

"అబ్బ! పొగరుపానికేం లోటులేదు. అంత పౌరుషమున్నవాడివి, సంపాయించ డానికేం యిలా దిగపడ్డావు నాయనా!" కటువుగా యెగతాళిగా అనేసి విసవిసా వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి.

ఆ యువకుడు అవమానంతో క్రుంగి పోయాడు. అతని మనసు వుడుకెత్తిపోతోంది. అప్రయత్నంగా పళ్ళు పటపట కొరుక్కున్నాడు. చప్పున పోయి, ఆ పెద్దమనిషి పీక నులిమేయాలనిపించింది. కాని తొందరపాటు కూడదనుకొన్నాడు. తొందరపాటువల్ల మనిషి యెంతగా దిగజారిపోతాడో ఒకొక్కసమయంలో అతడికి బాగా తెలుసు...అనుభవం మీద నేర్చుకున్నాడు.

ఇక లాభంలేదు... ఆకలి తీరదు... మళ్ళీ మంచినీటితో కడుపు నింపుకోవటమే వుత్తమం... అనుకుంటూ ముందుకు సాగిపోయాడు యువకుడు. సమీపంలో వున్న నూతినీరు వుప్పగా వుంటుందని అతనికి తెలుసు. అందుకే కాస్తదూరంలో వున్న కుళాయిదగ్గరికి నడక సాగించాడు. అతనికి నీరసంగా వేసుకుపోతోంది. తను యెందుకీ సంకటపరిస్థితులో వుండటం? తిన్నగా యింటికిపోతే?

ఈ ఆలోచన రెండురోజుల్నించి కలుగుతోంది. కాని అది యెంత తెలివి తక్కువ ఆలోచనో తరువాత గ్రహించుకొంటున్నాడు.

ఆలోచన మంచిదే! కాని - నడచుకుంటూపోగలడా! అసంభవం... రైలు

ఛార్జీలకు డబ్బు?...అది గొప్ప సమస్య. ప్రపంచంలో అన్ని సమస్యలకంటె, డబ్బు సమస్య గొప్పది. ఆ సమస్యని యెదుర్కోవటం యింతకు ముందెప్పుడూ యెరుగడు ఆ యువకుడు.

నడుస్తున్నాడు మెల్లగా... అడుగులు పడ్డంలేదు. చిన్న చిన్న తుంపర్లు ఇంకా పడుతూనే వున్నాయి. కుళాయి దగ్గరికి వచ్చాడు. ఆసక్తిగా నీళ్లు తాగాడు. ఆకలిని అరికట్టేందుకు తను చేస్తున్న ప్రయత్నానికి అతనికే నవ్వొచ్చింది. అది బాధలో నవ్వు. అప్పటికదో తృప్తి!

గొడుగు వేసుకొని సొక్కిరించి వొస్తున్నాడు వేణు. ఆరోజు ఆఫీసుకి సెలవు పెట్టాడు పూరికే. అప్రయత్నంగా అతని దృష్టి కుళాయి దగ్గర నీళ్ళు తాగుతున్న వ్యక్తిపై పడింది. ఆ యువకుణ్ణి అతనెప్పుడూ చూళ్లేదు. కాని అతని వేషం చూసి, మొహం చూసి, జాలి పడ్డాడు. అతణ్ణి పలకరించాలని బుద్ధి పుట్టింది.

లోకంలో మనుషులంతా ఒకే మోస్తరు వుండరు. అలావుంటే మంచీ, చెడూ, అన్న విభేదాలు అగుపించవు. పూర్తిగా మంచైనా, చెడయినా, యేదో ఒకటి నిలుస్తుంది.

ఆగాడు వేణు. ఆ యువకుడు నీరు తాగటం పూర్తిచేసి, చొక్కాతో మూతి, చేతులు, తుడుచుకొన్నాడు. ఆ తుడుచుకోవటంలో అసహ్యం నిండి వుందని పసిగట్టాడు వేణు. చప్పున వూహించాడు. ఆ అబ్బాయి సహజంగా బికారి కాడని. అది కేవలం, అతని వూహ మాత్రమే!

“ఏం అబ్బాయ్ ... నీ దేవూరు?” అన్నాడు వేణు అతనుదగ్గర పడుతుంటే. తనకంటె వయసులో చాలా చిన్నవాడుగా అగుపిస్తున్న వ్యక్తిని యేక వచనంలో సంబోధించడం తప్పు కాదను కున్నాడు వేణు.

ఆ అబ్బాయి తెల్లబోయాడు. తన నేనా, యితను సంబోధిస్తోంది? మనుషుల్లో యెన్ని రకాలవాళ్ళుంటారు? ప్రాధేయపడి ప్రసాదం పెట్టమని అడిగితే కసురుకునే వాళ్లు – స్వయంగా పలుకరించి ఆప్యాయత అగుపర్చేవాళ్ళ-నెంత చిత్రం?

“ఏ వూరవుతే నేం లెండి” అన్నాడు అబ్బాయి. అలా అన్నందుకు తర్వాత బాధపడ్డాడు. ఆప్యాయత కనబర్చే వ్యక్తికోసం యింతవరకూ యెదురుచూసి, తీరా, అల్లాంటి వ్యక్తి అగుపించేసరికి, తనకేమీ సహకారం అవసరం లేనట్టుగా మాట్లాడ్డం యేమీ బావులేదను కున్నాడు.

“ఫరవాలేదు చెప్పు... ఏ వూరు?” మళ్ళీ అన్నాడు వేణు నెమ్మదిగా.

“కాకినాడ దగ్గర ఓ వూరులెండి...”

“మరి, యిక్కడికెందుకొచ్చావు? నీ వైఖరి చూస్తుంటే, చదువుకున్న వాడిలా అగుపిస్తున్నావు...కుళాయి నీరు తాగి కడుపు నింపుకుంటున్నావా?”

ఆ అబ్బాయి కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. “ఏం చెయ్యమండీ! పరిస్థితులు అలా వచ్చాయి” అని మాత్రం అనగలిగాడు.

ఆ అబ్బాయి జీవితంలో, ఆవేదన, అసంతృప్తి నిండివున్నాయని వూహించాడు వేణు.

"నీ పేరేవిఁటి?"

"సుబ్బారావు"

"ఆకలిగా వుంటే, యెవరింటికైనా వెళ్ళి భోజనం పెట్టమనలేక పోయావు!"

సుబ్బారావు ఒక్కమారు తన దుస్తుల వేపు చూసుకొన్నాడు. "ఈ వేషంతో వెళ్తే యెవరండీ అన్నం పెడతారు! అవమానపడ్డం తప్పించి" నిట్టూరుస్తూ అన్నాడు;

"ఈ స్థితికి యెలా వొచ్చావు? ఎవరూ లేరా నీకు?" అన్నాను నేను.

బాధగా నిట్టూర్చాడు సుబ్బారావు. "అంతా వున్నారు...వాళ్ళేం చేస్తారండీ! నా తొందరపాటే నన్ను కృంగదీసింది."

చీకట్లు కమ్ముకొచ్చాయి. ఇక ఆ రోడ్డుమీద నిల్చుని మాట్లాడ్డం బాగుండదనుకున్నాను నేను.

"నా గొడుగులోకి రా అబ్బాయ్... మా యింటికి పోదాం" అన్నాను.

సుబ్బారావు సంతోషంతో వుక్కిరిబిక్కిరయ్యాడు. ఆ వ్యక్తికీ తనకీ వున్న అనుబంధం యేవిఁటి? ఎంత ఆప్యాయత అగుపరుస్తున్నాడు!...అనుకుని అతని పక్కన చేరేందుకు సంశయించాడు.

నేను అది యిట్టే గ్రహించేశాడు. "అలా సంశయించడం మంచిది కాదు. నాకు అది యిష్టముండదు కూడాను... రా" అంటూ అతని భుజం పట్టుకుని నా పక్కకి లాగాడు. ఇద్దరూ కలిసి నడిచాము.

అంతవరకూ ఆకలిబాధతో అలమటించి పోయిన సుబ్బారావుకి నా ఆప్యాయత, ఔదార్యం, కడుపునింపి వేశాయి.

ఇద్దరూ వేగు యిల్లు చేరుకున్నారు. సుబ్బారావు స్నానం చేసేందుకు యేర్పాటు చేశాడు నేను. సుబ్బారావు స్నానం ముగించుకువచ్చాడు. తన యిస్త్రీ పైజమా, షర్టూ యిచ్చాడు తొడుక్కోమని.

సుబ్బారావుకిదేమీ బోధపడలేదు... తను కలగంటున్నానేమోనని భ్రమపడ్డాడు.

భోజనాలయ్యాయి. సుబ్బారావు తృప్తిగా భోంచేశాడు.

"మీ మేలు మర్చిపోలేనండీ" అని మాత్రం అనగలిగాడు యింకేవిధంగా చెప్పాలో అర్థం కాక.

"దానికేముందిలేవోయ్ ... నేనేమీ ఘనకార్యం చెయ్యలేదు. నిన్ను చూశాక యేవిఁటి నాకదోలాంటి అభిమానం వుట్టిపడింది. సరేగాని నువ్వు యిలా ఎందుకు మారావో చెప్పావు కాదు... నేనేమైనా సహాయం చెయ్యగలిగితే చెప్పు" అన్నాను నేను.

కాసేపు సుబ్బారావు మౌనంగా వుండిపోయాడు.

"అంతా నా తొందరపాటు వల్లనే జరిగిందండీ! మా తల్లిదండ్రులకు, నేనూ, మా అక్క, యిద్దరమే సంతానం. అక్కకి పెళ్ళయి పోయింది. నేను యింటరు చదువుతున్నాను. మేం బాగా డబ్బున్నవాళ్ళం కాకపోయినా, అవసరాలకు లోటులేని సంసారం మాది. మొదటునుంచీ స్వేచ్ఛకోసం ప్రయత్నించే వాణ్ణి. ఇంట్లోనూ, కాలేజీలోనూ, ఒక నియమబద్ధమైన జీవితం గడపటం, యేమిటో నాకు క్రమంగా కష్టమనిపించింది. మా నాన్నగారికి నా అభిరుచు

లంటే తగని మంట నన్ను మాస్తే చాలు-ఆయన రుసరుస లాడేవారు. అందుకే ఆయన ఓ ప్లాను వేశారు. నాకు పెళ్ళి చేసేస్తే నా పొగరంతా అణిగి పోతుందని అభిప్రాయపడ్డారు. ప్రయత్నించారు. చివరికి ఓ సంబంధాన్ని కూడా నిశ్చయపర్చారు. నేను అటంక పర్చినా, ఆయన వొప్పుకునే స్థితిలో లేరు. నేను తీవ్రంగా ఆలోచించాను. పెళ్ళి జరిగినట్లయితే, వూపిరి పీల్చుకుందు కూడా స్వేచ్ఛ వుండదనుకున్నాను. నా అభిప్రాయాలతో మా నాన్నకి పని లేదు. బలవంతంగా ముడివేయనుంటారు. ఇవన్నీ ఆలోచించి, కొంత డబ్బు పట్టుకుని పలాయనమయ్యాను...

"బొంబాయి, కలకత్తా, కటకం, పూరీ తిరిగాను. పూరీనుండి తిరిగి వస్తుంటే, యెవరో నా సూట్‌కేసు కొట్టేశారు. అందులోనే నా పర్సు, టిక్కెట్టు అన్నీ వున్నయ్. నా తలకింద పెట్టుకున్న సూట్‌కేసుని యెలా కొట్టేశాడోనండీ మరి! టికెట్ కలెక్టరు యీ వూళ్ళో దించేశాడు; ఇప్పటికి నే నీ వూరు వచ్చి మూడురోజు లయ్యింది. అన్నం పెట్టమని యెవర్నీ అడగడానికి అభిమానం అడ్డొచ్చింది. ఈ మూడురోజులూ నుంచి నీళ్ళతోనే గడిపానంటే నమ్మండి. కోరి కష్టాలు తెచ్చుకున్నాను" అని ముగించాడు సుబ్బారావు.

"పోనీ, నాన్నగారికి టెలిగ్రాం యివ్వలేకపోయావా డబ్బు పంపమని" అన్నాడు వేణు.

"టెలిగ్రామ్ యిచ్చేందుకైనా డబ్బే దండీ! అదీకాక ఆయన పంపుతారన్న నమ్మకం కూడా నాకు లేదు."

"మరిప్పుడేం చేయదల్చావు?"

"అదే ఆలోచిస్తున్నాను. మీ ధర్మమా అంటూ, తెల్లటి దుస్తులు దొరికాయి కదండీ? ఇక అంతగా ప్రమాదం వుండదు. ఇప్పుడు నేను యేం చెప్పినా ప్రపంచం నమ్ముతుంది. మురికి దుస్తుల్లో వున్నప్పుడు కసురుకొనే మనుషులు తెల్లటి దుస్తుల్లో వుంటే ఆదరిస్తారు. వ్యక్తి ఒక్కడే! కాని, దుస్తులు మారాయి." నవ్వుతూ అన్నాడు సుబ్బారావు.

"నువ్విలా పంతంకొద్దీ వచ్చేశావు గాని, మీ నాన్నగారి మాట విడిచిపెట్టు. మీ అమ్మగారు యెంతగా కుమిలిపోతున్నారో యేమిటో వూహించావా?" అన్నాడు వేణు.

అప్పుడు సుబ్బారావుకి నిజంగా తృప్తి కలిగింది.

"పోనండీ! ఏం చేస్తాను? ఆక్షణం అల్లాంటిది. అవన్నీ యోచించలేదు. అన్నట్టు యిప్పుడేమన్నా బండి వుందండీ కాకినాడపోయేది?" "ఇంకా వుంది... వెంటనే బైలుదేరు. ఆ...అన్నట్టు అధికమైతే నే నివ్వలేను గానీ, టిక్కెట్టుకి సరిపడే డబ్బు యివ్వగల్ను...తీసుకెళ్లు."

సుబ్బారావు వింతగా అతని మొహంలోకి చూశాడు. అతనికీ, తనకీ గల బాంధవ్యం యేమిటి? ఎంత నమ్మకం యేర్పడింది?

"మీ రింతవరకూ చేసిన సహాయం చాలక డబ్బు కూడా ఇవ్వదల్చుకొన్నారా? నేను పంపుతానన్న నమ్మకం వుందా?"

"మనుష్యత్వాన్ని గుర్తించి సత్కారం యేర్పర్చుకొంటారు సాధారణంగా. సంపాదించకపోయినా ఫరవాలేదు. ఒక స్నేహితుడికి సహాయం చేశాననే తృప్తయినా వుంటుంది." నవ్వుతూ అని లోపలికి పోయి పదిరూపాయల నోటు తెచ్చి సుబ్బారావు చేతిలో పెట్టాడు.

కృతజ్ఞతతో అందుకున్న సుబ్బారావు కళ్ళు ఆర్ద్రమయ్యాయి.

"మీ మేలు మర్చిపోలేనండీ!" అని మాత్రమే అనగలిగాడు. "వస్తానండీ" అంటూ నమస్కారం పెట్టి బయలుదేరాడు.

పెద్ద వర్షం వస్తుందని యేర్పర్చుకొన్న భావం యిప్పుడు లేదు. మేఘమంతా మంచుముక్కల్లా విడిపోయి, చెదిరిపోయింది. స్వచ్ఛమైన వాతావరణం.

నేను సుబ్బారావుతో కొంత దూరం వెళ్ళి తిరిగి వచ్చాను. సుబ్బారావు తను మూడు రోజులు గడిపిన దేవాలయం దాటిపోతూ అదోలా నవ్వుకుని ముందుకు సాగిపోయాడు.

◆ ◆ ◆

సుబ్బారావు వెళ్ళిపోయిన నాలుగు రోజులకు నేనుకి మనియార్డరు వచ్చింది పది రూపాయలు. కూపనులో కృతజ్ఞత తెలుపుతూ యేవింటేవిటో రాశాడు సుబ్బారావు. అమ్మ ప్రస్తుతం కులాసాగానే వుందని రాశాడు. నేను నవ్వుకున్నాడు. సుబ్బారావుకీ, తనకీ గల బాంధవ్యం యేవిటి? ఏముంది? సాటి మానవుడు!

★

*A Fine Collection of*

**Mahakavi Sri Sri's POEMS**

# THREE CHEERS FOR MAN

**Rendered for the first time into English.**

**Postage Extra**

**Rs. 2/-**

*Copies Available at :*

**Visalaandhra Publishing House,**

**VIJAYAWADA-2.**